క్లుప్తంగా

జగనన్నను ఆశీర్వదించండి



గుత్తికి చెందిన గాయత్రికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లుటౌన్: సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలను ఆదుకుంటున్న జగనన్నను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి కోరారు. అనారోగ్యంతో వివిధ రాష్ట్రాల్లోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న నియోజకవర్గంలోని 17 మందికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి అండగా నిలిచారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు 17 మందికి సీఎంఆర్ఎఫ్ కింద రూ.32.52 లక్షలను మంజూరు చేశారు. ఈ చెక్కులను బుధవారం ఎమ్మెల్యే వైవీఆర్ తన నివాసంలో లబ్ధిదారులకు అందజేసి వారి ఆరోగ్య క్షేమాలను ఆరాతీశారు. సందర్భంగా చెక్కులు అందుకున్న వారు సీఎం జగన్, ఎమ్మెల్యే వైవీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ



లబ్ధిదారులకు ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు అందిస్తున్న దృశ్యం

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ఎస్ 7వ వార్డులో బుధవారం 82 మంది లబ్ధిదారులకు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కౌన్సిలర్ వరద రాజులు, వీఆర్వో కిశోర్, సచివాలయ వెంకట్, వెల్ఫేర్ అసిస్టెంట్ గంగాధర్, వైఎస్సార్‌సీపీ నాయకులు కెఎం రంగనాయకులు, లాల్‌రెడ్డి, స్టోర్ మస్తాన్, నరసింహ, లింగారెడ్డి, అరుణ్‌కుమార్, బ్రహ్మారెడ్డి, శ్రీనివాసులు,నగేష్, అశోక్, గాలిబ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వైవీఆర్‌కు ఘన సన్మానం




ఎమ్మెల్యే వైవీఆర్‌ను సత్కరిస్తున్న నాయకులు

గుంతకల్లు రూరల్: నియోజకవర్గంలోని దాదాపు 20 ఆలయాల నిర్మాణానికి గానూ ప్రభుత్వం నుంచి రూ.2 కోట్లు నిధులు విడుదల చేయించిన ఎమ్మెల్యే వైవీఆర్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో బుధవారం మండలంలోని వివిధ గ్రామాల నాయకులు ఘనంగా సత్కరించారు. గుత్తి మండలంలో 5 ఆలయాలు, గుంతకల్లు మండలంలో 8 ఆలయాలు, పామిడి మండలంలో 07 ఆలయాల నిర్మాణానికి గానూ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఆలయానికి రూ.10 లక్షల చొప్పున మంజూరు చేసింది. ఇదిలా ఉండగా వైటీ.చెరువు గ్రామానికి చెందిన నిరుపేద దళిత రంగనాయకులు తన కూతురు వివాహానికి ఎమ్మెల్యే వై.వెంకటారమిరెడ్డి బుధవారం తాళిబొట్టు, కాలిమెట్టెను కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా రంగనాయకులు అతడి బంధువులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

గుంతకల్లుటౌన్: పట్టణంలోని ప్రశాంతినగర్‌లో రూ.10 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణానికి బుధవారం వార్డు కౌన్సిలర్ వై.సుధాకర్ భూమిపూజ చేశారు. ప్రజల విజ్ఞప్తి సీసీ రోడ్డు ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే వైవీఆర్‌కు కౌన్సిలర్, వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. వార్డు పెద్దలు రామాంజినేయులు, జుబేదుల్లా, చంద్రకళ, ప్రభాకర్, ప్రసాద్, ఆంజనేయులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్కచెల్లెమ్మల ఆర్థికాభివృద్ధే జగనన్న లక్ష్యం



మెగా చెక్కు అందజేస్తున్న చైర్‌పర్సన్ భవాని

గుంతకల్లుటౌన్: అక్కచెల్లెమ్మలకు విరివిగా రుణాలందించి వారిని ఆర్థికంగా అభివృద్ధి పరచడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని అన్నారు. బుధవారం మెప్మా ఆధ్వర్యంలో కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణంలోని స్లమ్ సమాఖ్యల్లో గల 67 మంది మహిళలకు సమృద్ధి యూనిట్ల ఏర్పాటు కోసం (ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున) రూ.33.50 లక్షల రుణాల మెగా చెక్కును అందజేశారు. లాభసాటి వ్యాపారంతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, మెప్మా టీపీఆర్ఓ మోహన్, సీఎంఎం.భవాని, సీఓలు, ఆర్పీలు పాల్గొన్నారు.

అభివృద్ధికి కేరాఫ్ బీకేఎస్

- మేజర్ పంచాయతీలో రూ.20 కోట్లతో అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చొరవ
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



దేవరకొండపైకి వేసిన సిమెంట్‌రోడ్డు, హైమాస్ లైట్లు

బుక్కరాయసముద్రం: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టడంతోపాటు బుక్కరాయసముద్రం అభివృద్ధికి కేరాఫ్‌గా మారింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆశీస్సులు, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చొరవతో పంచాయతీ రూపురేఖలు మారిపోయాయి. పంచాయతీలోని శివారు కాలనీలన్నీ అనంతపురం నగరానికి సమీపంలో ఉన్నాయి. పంచాయతీలో ప్రభుత్వం గడిచిన 57 నెలల్లో రూ.20 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టింది. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు రూ.7.84 కోట్లతో ప్రజల దాహార్తి తీర్చేదిశగా కాలనీల్లో తాగునీటి పనులు చేపట్టారు. పంచాయతీ రాజ్ కింద రూ.8.22 కోట్లతో పనులు పూర్తి చేశారు. ఇందులో ప్రధానంగా బీకేఎస్ కాలనీల్లో సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించారు. కేవలం డ్రైనేజీ నిర్మాణాలకే రూ.2 కోట్లు వెచ్చించారు. సీసీరోడ్లకు రూ.50 లక్షలు, పారిశుధ్యం, వీధి లైట్లు, రూ.45 లక్షలు ఖర్చు చేశారు.

శాశ్వతంగా నిలిచిపోయేలా పనులు

బీకేఎస్ మేజర్ పంచాయితీలో శాశ్వత అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ప్రత్యేక చర్యలు చేపట్టారు. పంచాయతీలో 4 గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు నిర్మించారు. గాంధీనగర్ కాలనీలో ఏళ్ల తరబడి ఉన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు. సిద్దరాంపురం రోడ్డు సమీపాన ఉన్న దేవర కొండపైకి రూ.4 కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు రోడ్డుకు ఇరువైపులా హైమాస్ లైట్లు ఏర్పాటు చేశారు. ఇక పంచాయతీ పరిధిలో 2.55 కోట్లతో సిమెంట్ రోడ్లు, 2.55 కోట్లతో డ్రైనేజీ పనులు చేపట్టారు. ఇక పంచాయతీలోని ఐదు సచివాలయాల పరిధిలో నాన్ డీబీటీ, డీబీటీ కింద ఐదేళ్లలో రూ.152 కోట్ల దాకా లబ్ధి చేకూరింది.

గతంలో ఇంత అభివృద్ధి జరగలేదు



పంచాయతీలో గతంలో ఎన్నడూ ఇంత అభివృద్ధి జరగలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజల సమస్యలు తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకుంటోంది. సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతోపాటు తాగునీటి సమస్య రాకుండా పనులు చేపట్టారు. ఇందులో ఎమ్మెల్యే చొరవ ప్రశంసనీయం. – పూల రంగనాథ్ బీకేఎస్

జగనన్న ఆశీస్సులతోనే..



బీకేఎస్ మేజర్ పంచాయతీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశాం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించాం. ప్రజలకు సేవలందించేందుకు గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు నిర్మించాం. దేవరకొండపైకి రూ.4 కోట్లతో సీసీరోడ్డు నిర్మించడంతోపాటు లైట్లు వేయించాం.
– జొన్నలగడ్డ పద్మావతి, శింగనమల ఎమ్మెల్యే

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి



కాలనీవాసులతో మాట్లాడుతున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిటౌన్: జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి గన్నెవారిపల్లి కాలనీ వాసులను కోరారు. బుధవారం ఆయన కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలపై ఆరాతీశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా కొనసాగాలన్నారు. జెడ్పీటీసీ రమణమ్మ, నాయకులు ప్రదీప్‌రెడ్డి, ఎంపీటీసీ రవికుమార్, చింబిలి బాజ్జీనాయుడు, ప్రభాకర్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ప్రణయ్‌కుమార్, ప్రభాకర్, నాగేంద్ర, సతీష్, శివ, కుళ్లాయప్ప, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలన సువర్ణయుగం



యాడికిలో చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



పెద్దపప్పూరు సభకు హాజరైన అక్కచెల్లెమ్మలు

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

యాడికి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన రాష్ట్రంలో సువర్ణయుగాన్ని తలపిస్తోందని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. స్థానిక సంత మార్కెట్‌లో మండలంలోని 2,936 మంది మహిళలకు రూ.5.50 కోట్ల చెక్కును అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విమర్శిస్తున్న ప్రతిపక్షాలు ఇప్పుడు అధికారంలోకి వస్తే వాటన్నింటినీ అమలు చేస్తామని చెబుతున్నాయంటే జగన్‌మోహన్‌రెడ్డి ఎంత ప్రతిష్టాత్మకంగా వాటిని అమలు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చన్నారు. కరోనా సమయంలో ఒక్క పథకాన్ని ఆపకుండా లబ్ధిదారులకు అందజేశారని కొనియాడారు. మహిళల ఆర్థిక శక్తిని పెంచేందుకు ఇలాంటి గొప్ప పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. మేలు జరిగితేనే ఓటు వేయండని చెప్పే ఏకైక నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఇప్పటి వరకు మొత్తం 10,715 మందికి రూ.20.09 కోట్లు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అందకుముందు మండల సమాఖ్య సభ్యులతో కలిసి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బొంబాయి ఉమాదేవి, సర్పంచు అనూరాధ, ఉప సర్పంచు కాసాచంద్రమోహన్, ఎంపీడీఓ సావిత్రి, ఎంపీటీసీలు వెంకటనాయుడు, నాగరాజు, రామ్మోహన్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామి రెడ్డి, సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మ నందరెడ్డి, యాడికి సింగిల్ విండో డైరెక్టర్ కొట్టే వెంకటరామిరెడ్డి, ఏపీఎం చంద్రశేఖర్, సచివాలయా ల మండల కన్వీనర్ శివ ప్రసాద్, లక్షుంపల్లె, తూట్రాళ్ల పల్లె సర్పంచులు పద్మనాభరెడ్డి, సంజీవరాయుడు, దండురాముడు, అశోక్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, పెద్దపేట లక్ష్మిదేవి పాల్గొన్నారు.

జగనన్న మనసు అక్కచెల్లెమ్మలకు తెలుసు

పెద్దపప్పూరు: ఇచ్చిన మాట ప్రకారం జగనన్న వైఎస్సార్ ఆసరా కింద డ్వాక్రా రుణాలు మాఫీ చేయడంతోపాటు వైఎస్సార్ చేయూతతోపాటు అనేక పథకాలు మహిళల పేరుమీదనే అమలు చేస్తున్నారని, ఆయన మనసు అక్కచెల్లెమ్మలకు తెలుసని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. బుధవారం అశ్వర్థనారాయణస్వామి క్షేత్రంలో వైఎస్సార్ చేయూత నాల్గవ విడత కింద రూ.3.16కోట్ల మెగా చెక్కును మహిళలకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాతుతూ అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన మాటకు కట్టుబడి వైఎస్సార్ చేయూత ద్వారా నాల్గో విడత నిధులు మంజూరు చేసిన జగనన్నను మరోసారి సీఎం చేసుకుందామన్నారు. అనంతరం మండలానికి చెందిన 16 మందికి రూ.8.41 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఏసీ రాజ్యలక్ష్మి, ఏపీఎం రవిచంద్ర రాజు, ఎంపీడీఓ కవిత, ఉపాధిహామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథ రెడ్డి, ఎంపీపీ వెంకటరామి రెడ్డి, జిల్లా పార్లమెంటు జనరల్ సెక్రటరీ రవిప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామ్మూర్తి రెడ్డి, మండల కన్వీనర్ అమర్ నాథ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, సీనియర్ నాయకులు నామనాంకపల్లి రఘునాథరెడ్డి, అశ్వర్థం ఆలయ చైర్మన్ చిక్కేపల్లి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



చీమలవాగుపల్లి సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దపప్పూరు: కుల,మత,రాజకీయ భేదాలు లేకుండా జగనన్న పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. బుధవారం చీమలవాగుపల్లిలో గ్రామసచివాలయ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ జగనన్న ఎన్నికల హామీలను 99 శాతం నెరవేర్చి ప్రతి ఇంట మా నమ్మకం నీవే జగన్ అనే ముద్ర వేసుకున్నారన్నారు. టీడీపీ పాలనలో కేవలం ఆ పార్టీ కార్యకర్తలు, జన్మభూమి కమిటీ సిఫారస్సు చేసిన వారికి మాత్రమే సంక్షేమ పథకాలు వర్తించేవన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఎటువంటి చిన్నపాటి సమస్య వచ్చినా తాను అందుబాటులో ఉండి ఆదుకుంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జాతీయ ఉపాధిహామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథరెడ్డి, ఎంపీపీ వెంకటరామిరెడ్డి(రామయ్య), జిల్లా పార్లమెంటు జనరల్ జనరల్ రవిప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామ్మూర్తి రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమర్ నాథ రెడ్డి, కోఆప్షన్ సభుడు హాజీవలి,సర్పంచు సుమతి, సీనియర్ నాయకులు శ్యామసుందర్‌రెడ్డి, రంగేశ్వర్‌రెడ్డి, రవీంద్రనాథ రెడ్డి, వరదాయపల్లి శివారెడ్డి, నామనాంకపల్లి రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రి టౌన్: గన్నెవారిపల్లి కాలనీలో 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి బుధవారం ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సునీల్, రాజు, పవన్, శేషు, రేవతి తో పాటు మరో 15 కుటుంబాలు ఉన్నాయి. వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్రనేత గంగుల కుంట కేశవరెడ్డి, ఎంపీటీసీ రవికుమార్, ప్రదీప్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాగితోటపాలెంలో..

తాడిపత్రి: పట్టణంలోని రాగితోటపాలెం లో 20 కుటుంబాలు కౌనిలర్ ఆకులనాగిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్ పథకాలు, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ప్రతాప్, రాయప్ప, దేవరాజు, విజయభాస్కర్, కుమార్‌తో పాటు మరో 15 కుటుంబాలున్నాయి. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రాజు, జాన్సన్, రాజేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి జగనన్నే మళ్లీ రావాలి



చిలమకూరులో ఆర్బీకే భవనాన్ని ప్రారంభించిన ఆలూరు సాంబశివారెడ్డి, వీరాంజనేయులు



అతకాళప్ప ఆలయ నిర్మాణానికి విరాళం అందిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

యల్లనూరు: రాష్ట్రాభివృద్ధి కోసం జగనన్నే మళ్లీ రావాలని ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. బుధవారం చిలమకూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ విలేజ్ క్లినిక్, రైతు భరోసా కేంద్రం, జగనన్న పాలవెల్లువ మహిళా డయిరీ సహకార సంఘం భవనాలను ఆయన వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులుతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే జగనన్న ఉంటే చాలన్నారు. గ్రామస్వరాజ్యం కావాలనే సచివాలయ, వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చిన ఏకైక సీఎం వైఎస్ జగన్ అని గుర్తు చేశారు. ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలను అందించి ఆదుకున్నారన్నారు. ఐదేళ్ల పాలనలో ప్రతి కుటుంబం రూ.లక్షల్లో లబ్ధి పొందిందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని డ్వాక్రా రుణాలను మాఫీ చేసిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. ప్రతిగ్రామంలో సచివాలయాల ద్వారా మెరుగైన సేవలను అందిస్తున్నారు. రైతులకు రైతుభరోసా కేంద్రాల్లో ఎరువులు, మందులు అందిస్తున్నారన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా నాయకుల వద్దకు వెళ్లకుండా సచివాలయాల వద్దకు వెళ్లి పనులు చేయించుకునేందుకు వీలుగా వ్యవస్థను తీసుకొచ్చారని తెలిపారు.

చంద్రబాబు మాయమాటలను నమ్మొద్దు

టీడీపీ అధినేత చంద్రబాబు మాయమాటలు నమ్మొద్దని వారు ప్రజలకు సూచించారు పదేళ్ల పాలనలో చంద్రబాబు ప్రజలకుచేసిందేమీ లేదన్నారు అభివృద్ధి, సంక్షేమం లేదని, ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకుంటూ పబ్బం గడుపుతున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తంనాయుడు, సచివాలయాల మండల కన్వీనరు ప్రభాకర్‌రెడ్డి, సర్పంచు పెద్ద నాగరాజు , ఎంపీటీసీ ఆదినారాయణరెడ్డి, నాయకులు చిన్నసుబ్బిరెడ్డి, కృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, వైద్యులు లోకేష్, పీఆర్ జేఈ నరేంద్ర పాల్గొన్నారు.

జగనన్నను మరోమారు గెలిపించుకుందాం

నార్పల: ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ శింగనమల సమన్వయకర్త ఎం.వీరాంజనేయులు, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వారు మండల కేంద్రంతో పాటు సుల్తానపేట, దుగుమర్రి, నీలితోటపల్లి, తుంపెర, సర్సాపురం, ఎస్టీ కాలనీ, రంగాపురం, జంగంరెడ్డిపల్లిలో పర్యటించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగేందుకు వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందామన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

మండల కేంద్రంలోని అతకాళప్ప స్వామి గుడి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి రూ.లక్ష విరాళంగా అందించారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, ఎంపీపీ నాగేశ్వరావు, సొసైటీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, నాయకులు మొరుసు రామణారెడ్డి, సంజీవరెడ్డి,ఎంపీటీసీ శంకర్‌యాదవ్,భాస్కర్‌రెడ్డి, డొక్కా క్రిష్ణ, బండి లలితా కళ్యాణి,కేశవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే బీసీల అభ్యున్నతి

- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి లలితాకళ్యాణి



లలితాకళ్యాణిని సన్మానిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి, పైలా, వీరాంజనేయులు

శింగనమల: సీఎం వైఎస్ జగనన్నతోనే బీసీల అభ్యున్నతి సాధ్యమైందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి కురబ లలితాకళ్యాణి అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆమెను బుధవారం ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, నియోజకవర్గ సమన్వకర్త వీరాంజనేయులు తదితరులు ఘనంగా సన్మానించారు. చిన్నజలాలపురానికి చెందిన ఆమె వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా పనిచేస్తూ వచ్చారు. మండల, జిల్లా మహిళా విభాగాల్లో పనిచేశారు. రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా తన ఎంపికకు సహకరించిన సీఎం వైఎస్ జగన్, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబశివారెడ్డికి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్ఆర్ఐటీ కళాశాలకు స్కిల్‌ఫోర్స్ అవార్డు



అవార్డును అందుకుంటున్న డాక్టర్ రంజిత్‌రెడ్డి

బుక్కరాయసముద్రం: రోటరీపురంలో ఉన్న ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలకు స్కిల్‌ఫోర్స్ అవార్డు లభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బాలకృష్ణ తెలిపారు. ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన 600 మంది విద్యార్థులు సేల్స్‌ఫోర్స్ వర్చువల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం పూర్తి చేశారన్నారు. ఇందుకుగాను హైదరాబాద్‌కు చెందిన స్మార్ట్‌బ్రిడ్జి కంపెనీ కళాశాలకు స్కిల్స్‌ఫోర్స్ అవార్డును హైదరాబాద్‌లో అందజేశారన్నారు. ఈ సేల్స్‌ఫోర్స్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంలో కస్టమర్ రిలేషన్‌షిప్, మేనేజ్‌మెంట్ ప్రాసెస్ ఆటోమేషన్ వర్క్, ఫ్లో, అనే అంశాలపై అవగాహన పెంపొందించుకోవడం వల్ల విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి, అవకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో కళాశాల టీపీఓ డాక్టర్ రంజిత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బాలక్రిష్ణ, కొండన్న తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

తాడిపత్రి: పట్టణంలో బుధవారం డీఎస్పీ సీఎం గంగయ్య ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు. తాడిపత్రి రూరల్ సీఐ లక్ష్మీకాంతారెడ్డి, యాడికి సీఐ నాగార్జున , ఎస్ఐలు సాగర్, రామకృష్ణ, నాగవీరయ్య, పారా మిలిటరీ బలగాలు, స్పెషల్ పార్టీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం


ఆలయ పునర్నిర్మాణ కోసం భూమి పూజ

పుట్లూరు: చింతకుంట గ్రామంలో బైరవ స్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం బుధవారం భూమి పూజ చేపట్టారు. ఆలయం వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ ఈఓ శోభ, లింగారెడ్డి, కమిటీ మెంబర్లు కులశేఖర్‌రెడ్డి, బైరవేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కరివేపాకు తోట దగ్ధం

పుట్లూరు: చింతకుంట గ్రామంలో బుధవారం విజయభాస్కర్‌రెడ్డి అనే రైతుకు చెందిన కరివేపాకు తోటకు మంటలు వ్యాపించడంతో పంట దగ్ధమైంది. అలాగే ప్రభాకర్ అనే రైతుకు చెందిన డ్రిప్పు పరికరాలు దగ్ధమైనట్లు బాధిత రైతులు వాపోయారు. ప్రమాదంలో రూ.2 లక్షల వరకు ఆస్తినష్టం జరిగినట్లు వారు తెలిపారు.

వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌గా బాలకృష్ణ



శింగనమల: వైఎస్సార్‌సీపీ శింగనమల మండల కన్వీనర్‌గా సోదనపల్లికి చెందిన కురుబ చిక్కాల బాలకృష్ణను పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించారు. సీఎం వైఎస్ జగన్ మొహన్‌రెడ్డి, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, సమన్వయకర్త వీరాంజనేయులుకు బాలకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

మద్యం స్వాధీనం

పెద్దవడుగూరు: పి.వీరన్నపల్లి గ్రామంలో బుధవారం అక్రమంగా మద్యం విక్రయిస్తున్న రాము అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి 42 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

పేదల సొంతింటి కల సాకారం

పామిడి: ముఖ్యమంతి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే పేదల సొంతింటికల సాకారమైందని వైఎస్సార్‌సీపీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం పామిడి జగనన్నకాలనీలో ఇళ్లను పరిశీలించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల మంది మహిళలకు ఇళ్లపట్టాలు ఇచ్చిన ఘనత సీఎం జగన్‌ది అన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్దకాలువ వినోద్, నారాయణ స్వామి, సురేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అవుల తరలింపు అడ్డగింత

పామిడి: నంద్యాల జిల్లా డోన్ నుంచి అనంతపురానికి ఆవుల తరలింపును బీజేపీ నాయకులు అడ్డుకున్నారు. రామరాజపల్లి రవితేజ డాబా సమీపాన లారీని నాయకులు అడ్డుకోవడంతో అందులో ఉన్న వారు పరారయ్యారు. ఇదిలా ఉండగా ఆవుల తరలింపుపై ఎవరైనా తమకు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేస్తామని సీఐ రాజశేఖరరెడ్డి తెలిపారు.